

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 51 | శనివారం 30, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ఏపీలో రూ.22 వేల కోట్లతో

# భారీ విద్యుత్ కారిడార్..

## సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

- రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ప్రతిపాదనలు
- 18 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా ప్రణాళిక
- ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు వేగవంతం చేయాలని ఆదేశం
- పీఎం సూర్యఘర్ పథకంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలని సీఎం సూచన
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు వరల్డ్‌ఎకనమిక్ ఫోరంతో కలిసి పనిచేయాలని నిర్ణయం



2 లో



2లో

## మహానాడు విజయాన్ని అందరికీ

# అంకితం చేస్తున్నా

- విజయవంతంగా ముగిసిన టీడీపీ మహానాడు
- తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జరిగిన తొలి మహానాడు అన్న లోకేశ్
- టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందన్న లోకేశ్

## మంత్రి చొరవతో 120 ఏళ్ల సమస్యకు చెక్.. 515 కుటుంబాలకు

# భారీ ఊరట

అమరావతి, మే 29 : ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో 120 ఏళ్లుగా కొనసాగుతున్న గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరు గ్రామ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులు సమగ్రంగా పరిశీలించి, శతాబ్ద కాలంగా 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న గ్రామాన్ని ఆ జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలోని 515 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. వివరాల్లోకి వెళితే.. క్రీ.శ.1134 నుంచే వట్టిచెరుకూరు గ్రామం


మిగతా 2లో...



## ఉద్యోగులకు ఇచ్చిన మాట

# నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- ఉద్యోగుల బకాయిలను 100 రోజుల్లో విడుదల చేస్తామని హామీ





2లో



## 'మహా' విషాదం..

# కల్తీ మద్యం

## తాగి 11 మంది మృతి

మహారాష్ట్ర, మే 29 : మహారాష్ట్రలోని పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం చోటుచేసుకుంది. పుణె, పింప్రి-చించ్వాడ్ జంట నగరాల్లో ఇప్పటివరకు

మిగతా 2లో...

# పులి సంచారంపై హై అలర్ట్

## పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



అమరావతి, మే 29 : పోలవరం అడవుల్లో పులి సంచారం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో పులి కదలికలు గుర్తించిన అధికారులు, పులి సమీప గ్రామాల వైపు సంచరిస్తోందని వెల్లడించారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే హనుమాన్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాలని అధికారులను ఆదేశించారు. చికిలింత పంచాయతీ పరిధిలోని ఒక పశువుల పాకపై పులి దాడి చేయగా, ఈ ఘటనలో 9 దూడలు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అలాగే అడవికి సుమారు 300 మీటర్ల దూరంలో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలో కూడా పశువులపై దాడి జరిగినట్లు వెల్లడించారు. పులి సంచారంపై

2 లో



## సాధారణ పీఏ ఖాతాలోకి అన్ని కోట్లు

# ఎలా వచ్చాయి..?

అమరావతి, మే 29 : లిక్కర్ స్కామ్‌లో వైసీపీ నేతలు కోట్ల రూపాయిలు దోచుకున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ విమర్శించారు. ఈ స్కామ్‌లో వేళ్లన్నీ తాడేపల్లి పెత్తందారుల వైపే చూపిస్తున్నాయని మండిపడ్డారు. గొడ్డలి పార్టీకీ౼4 పథకం ఉందన్నారు. అవే.. పవర్, ప్రాపర్టీ, పైసా, పార్ట్‌నర్‌షిప్‌లని వ్యంగ్యంగా అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జేబులు నింపుకోవడమే గొడ్డలి పార్టీ P4 లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 2వ పేజీలో..

## మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు

# లేకుండా చేస్తాం

- గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయన్న నారాయణ
- 107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి
- వైసీపీ ప్రభుత్వం 150 లక్షల చెత్తను వదిలిపోయిందని విమర్శ





మే 29 : రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను డంపింగ్ యార్డులు లేని పట్టణాలుగా మార్చేందుకు యత్నిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు.

2 లో

# ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

తెలంగాణ, మే 29 : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కారు శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిల తొలి విడత మొత్తాన్ని ఇవాళ విడుదల చేశారు.

ఉద్యోగుల సుదీర్ఘకాల బకాయిలను కేవలం 100 రోజుల్లో రూ.6,000 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఉద్యోగ జేఏసీ నాయకులకు స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

ఈ హామీని నెరవేర్చే దిశగా, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈరోజు తొలి విడతగా రూ. 2,000 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి కీలకమైన బకాయిలను ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. రిటైర్డ్ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ బకాయిల మొత్తాన్ని క్లియర్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి మే 2025 వరకు పెండింగ్‌లో ఉన్న కమ్యూటేషన్ బకాయిలను కూడా పూర్తిగా చెల్లించారు.

ముందస్తు ప్రణాళికలు, పక్కా కార్యాచరణతోనే ఇది సాధ్యమైందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఇచ్చిన మాట ప్రకారం మిగిలిన రూ. 4,000 కోట్ల బకాయిలను కూడా నిర్ణీత గడువులోగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి తమ ప్రభుత్వం శరవేగంగా కసరత్తు చేస్తోందని వెల్లడించింది. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నదనడానికి ఇది నిదర్శనమని, ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహానాడు విజయాన్ని అందరికీ అంకితం చేస్తున్నా

మే 29 : తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మహానాడు నిన్న విజయవంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పందిస్తూ... మహానాడు విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. కోట్లాది మంది టీడీపీ కుటుంబ సభ్యుల ఆశీస్సులతో తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యానని... తాను ఈ పదవిని చేపట్టిన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని అన్నారు.

టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందని చెప్పారు. మహానాడు 2026 విజయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, MYTDP, ITDP, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ అంకితం చేస్తున్నానని తెలిపారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు.

నెల్లూరులో జరగాల్సిన మహానాడును ప్రధాని మోదీ పిలుపుతో, అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని లోకేశ్ తెలిపారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవడాన్ని చంద్రబాబు మనకు నేర్పారని... ఆ నేర్పును హైబ్రిడ్ మహానాడుకు ఉపయోగించి విజయవంతం చేశామని చెప్పారు. ఇప్పుడు ప్రతి ఇల్లు, ప్రతి పల్లె మహానాడుకు వేదిక అయిందని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయిందని... ఇది మహానాడు సాధించిన మరో ఘన విజయమని చెప్పారు.

# మంత్రి చొరవతో 120 ఏళ్ల సమస్యకు చెక్.. 515 కుటుంబాలకు భారీ ఊరట

ఉనికిలో ఉన్నట్లు వెల్లడైంది. 1931 నుంచే ఈ ఊరు గ్రామ పంచాయతీగా కొనసాగుతూ వస్తోంది. గ్రామస్థులు అప్పటి నుంచే పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, 2006లో జరిగిన ఆర్ఎస్ఆర్ నమోదులో పొరపాటున గ్రామాన్ని 'ఊరి ముందరి చెరువు'గా పేర్కొన్నారు. అనంతరం 2008లో రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ (1) (బి) కింద మొత్తం గ్రామాన్ని నిషేధిత జాబితాలో చేర్చారు. దీంతో గ్రామస్థులు తమ భూములను కొను గోలు, విక్రయాలు చేయలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామస్థుల వినతిపై స్పందించిన మంత్రి అనగాని సత్యప్రసాద్, సమస్యను ప్రత్యేకంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో గ్రామాన్ని పొరపాటున ఊరి ముందరి చెరువుగా నమోదు చేసినట్లు తేలింది. ప్రస్తుతం అక్కడ ఎలాంటి నీటి వనరులు లేవని నివేదికలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ విస్తీర్ణంలో ఉన్న 25.37 ఎకరాలను గ్రామకంఠంగా ప్రకటిస్తూ, నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. 'ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక రెవెన్యూ సమస్యలను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోంది. ప్రజలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం' అని అన్నారు.

# ఏపీలో రూ.22 వేల కోట్లతో భారీ విద్యుత్ కారిడార్.. సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

ఆంధ్రప్రదేశ్, మే 29 : ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు, దానిని సమర్థంగా గ్రిడ్‌కు అనుసంధానించేందుకు భారీ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా, సుమారు రూ.22 వేల కోట్ల వ్యయంతో 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3' నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ శాఖ పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్, విద్యుత్ సరఫరా, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలు పురోగతిపై విస్తృతంగా చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద చేపట్టనున్న చర్యలపై సీఎం ఆరా తీయగా, అధికారులు పూర్తి వివరాలు అందించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 18 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 11 గిగావాట్ల సౌర విద్యుత్, 7 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఉంటుందని వివరించారు. ఈ కారిడార్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,261 కిలోమీటర్ల మేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు, 9,500 మెగావాట్ల సామర్థ్యంతో ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో ఐదు భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కారిడార్ పూర్తయితే రాష్ట్రంలో ఏర్పాటయ్యే డేటా సెంటర్లకు నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని, తద్వారా భారీ పెట్టుబడులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును కాలపరిమితితో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పీఎం సూర్యఘర్ అమలులో వేగం పెంచాలి

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలులో ఏపీ ప్రస్తుతం దేశంలో నాలుగో స్థానంలో ఉందని, అగ్రస్థానానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు రూ.20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు బిగించే లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై 200 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసే పనులు వేగవంతం చేయాలన్నారు. రెస్కో మోడల్‌లో, నెట్ మీటరింగ్ విధానంలో ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. అలాగే, 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో 'నెట్ జీరో' విధానంలో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

సాంకేతికతతో విద్యుత్ నష్టాలకు చెక్

దేశంలోనే తొలిసారిగా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ' సంస్థ సహకారంతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ద్వారా 'డిజిటల్ ట్విన్ గ్రిడ్' రూపొందిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, రాష్ట్రంలో 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఏడాది మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదైందని గుర్తుచేశారు.

సీఎంతో వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం భేటీ

సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) ప్రతినిధుల బృందం భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ 'సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్' (C4IR) కార్యాచరణపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి అంశాలపై ఈ కేంద్రం అధ్యయనం చేయనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులను C4IR కార్యాచరణతో అనుసంధానం చేయాలని, ఫలితాలు సాధించేలా పనిచేయాలని ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పే స్థాయికి ఎదగాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటిక ఏర్పాటుకు కృషి

## - టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: నియోజకవర్గ బాధ్యుడు మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) ఆదేశాల మేరకు ఆర్యవైశ్యులకు శ్మశాన వాటిక ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పాపాగ్నినది శివారు ప్రాంతాన్ని కన్వీనర్ రామమునిరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆర్యవైశ్యులతో కలిసి చర్చించారు. శ్మశాన వాటికకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతామని వెల్లడించారు. దీంతో బిటెక్ రవి, రామమునిరెడ్డి, అధికారులకు ఆర్యవైశ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టిడిపి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు.

# 'మహా' విషాదం.. కల్తీ మద్యం తాగి 11 మంది మృతి

11 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. లోకల్ మద్యం సేవించిన అనంతరం బాధితులు ఒక్కసారిగా వాంతులు, కంటిచూపు మందగించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలతో కుప్పకూలినట్లు సమాచారం. వెంటనే వారిని సమీప ఆస్పత్రులకు తరలించినప్పటికీ పలువురు చికిత్స పొందుతూ మృతిచెందారు.

ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై స్పందించిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కల్తీ మద్యం తయారీ, విక్రయాల్లో పాల్గొన్నవారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అధికారికంగా అరెస్ట్ చేసినట్లు పింప్రి ఏసీపీ సచిన్ హిరే వెల్లడించారు. వీరిద్దరూ మద్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# పులి సంచారంపై హై అలర్ట్.. పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు

ఆధునిక సాంకేతికతతో నిఘా ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో నిరంతర అప్రమత్తత కొనసాగించాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. మనుషులు, పశువుల ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అటవీ శాఖకు స్పష్టం చేశారు. అవసరమైతే అదనపు హనుమాన్ బృందాలను పంపాలని కూడా సూచించారు. మొత్తం ఆపరేషన్‌పై రాజజఖీ స్వయంగా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే కేంద్ర కార్యాలయం నుంచి సీనియర్ అధికారిని ఘటనాస్థలికి పంపాలని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వన్యప్రాణి సంరక్షణ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

పులి సంచారం ఉన్న గ్రామాల్లో అవగాహన శిబిరాలు నిర్వహించాలని, ప్రజలు అనవసరంగా అడవుల్లోకి వెళ్లకూడదని హెచ్చరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పశువులను అడవి సమీపంలో కట్టివేయకుండా రైతులకు సూచనలు ఇవ్వాలని చెప్పారు. బాధిత రైతులకు తక్షణ పరిహారం అందించామని, త్వరలో పూర్తి పరిహారం చెల్లిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# సాధారణ పీఏ ఖాతాలోకి అన్ని కోట్లు ఎలా వచ్చాయి..?

శుక్రవారం రాజధాని అమరావతిలో కె.పట్టాభిరామ్ మాట్లాడుతూ.. 2019-24 మధ్య వైఎస్ జగన్ పీఏ కె.నాగేశ్వర్ రెడ్డి (కేఎన్ఆర్) భార్య ఖాతాలోకి రూ.20 కోట్లు వచ్చాయని ఆరోపించారు. ఓ సాధారణ పీఏ కేఎన్ఆర్ ఖాతాలోకి అన్ని కోట్లు ఎలా వచ్చాయి? అని పట్టాభిరామ్ ప్రశ్నించారు. అలాగే బెంగళూరుతో సహా పలు ప్రాంతాల్లో అతడికి ప్లాట్లు ఎలా వచ్చాయని సందేహం వ్యక్తం చేశారు. జగన్ పీఏకు మూడు రాష్ట్రాల్లో ఆస్తులున్నాయని పట్టాభిరామ్ తెలిపారు. ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ వ్యవహారంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పీఏ కేఎన్ఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. సిట్ కార్యాలయంలో గురువారం ఉదయం 11.00 గంటలకు ప్రారంభమైన ఈ విచారణ రాత్రి వరకు కొనసాగింది. బుధవారం కూడా కేఎన్ఆర్‌ను సిట్ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా సిట్ అధికారులకు కేఎన్ఆర్ పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు సమాచారం.

2019కి ముందు కేఎన్ఆర్ సాధారణ జీవితాన్ని గడిపారు. అయితే 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం హయాంలో అతడు వందల కోట్ల రూపాయిలకు అధిపతిగా మారినట్లు సిట్ గుర్తించింది. ఈ సందర్భంగా అతడి ఆస్తుల వివరాలతోపాటు కాల్‌డేటా ఆధారంగా సిట్ అధికారులు విచారణ చేపట్టారు.

# మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం

మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పబోతున్నామని వెల్లడించారు. ఈలోగానే 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చెత్తను బయోగ్యాస్, కంపోస్ట్‌గా మారుస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేసిందని... అయినా 150 లక్షల చెత్తను వదిలిపోయిందని నారాయణ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వదిలేసిన చెత్తను తాము తొలగిస్తున్నామని చెప్పారు. మున్సిపాలిటీల చెత్తను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వ్యర్థాల నుంచి కూడా సంపద సృష్టించడం కూటమి ప్రభుత్వ విధానమని చెప్పారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా జరగాలి

**- రూ.70.40 లక్షల వ్యయంతో 22 ఈ-ఆటో రిక్షాలు**

**- లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**





మదనపల్లె (ప్రజా సీమ) : గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేసి స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.తంబళ్లపల్లి నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థాలు,తడిచెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన 22 ఈ-ఆటో రిక్షాలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా పరిషత్,మండల పరిషత్ నిధులతో ఒక్కో ఈ-ఆటో రిక్షాను సుమారు రూ.3.20 లక్షల వ్యయంతో మొత్తం రూ.70.40 లక్షలతో సమకూర్చినట్లు తెలిపారు.ఈ వాహనాలు తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీలలో ఇంటింటికీ చెత్త సేకరణ,ఘన వ్యర్థాల నిర్వహణ,తడి-పొడి చెత్త వేరు చేయడం వంటి కార్యక్రమాల్లో వినియోగించబడనున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా,ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.ఆధునిక వాహనాల ద్వారా ప్రతిరోజూ చెత్త సేకరణ నిర్వహించడం వల్ల గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగు పడతాయని తెలిపారు.ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటి వద్దే పారిశుద్ధ్య సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలో పేతం చేయడంలో పంచాయతీ రాజ్ శాఖ,గ్రామ పంచాయతీలు మరియు స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ-ఆటో రిక్షాల ద్వారా ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా చెత్త సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరగడం వల్ల గ్రామాలు పరిశుభ్రంగా మారడమే కాకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామాలు ఆరోగ్యకరమైన సమాజానికి ప్రతీక అని తెలిపారు.పారిశుద్ధ్యాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు.ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,చెత్తను తడి మరియు పొడి వ్యర్థాలుగా వేరు చేసి అందించాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మ,డీఎల్‌డీఓ లక్ష్మీపతి,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు,మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు, సర్పంచులు,గ్రామ కార్యదర్శులు,పారిశుద్ధ్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి పాటుపడాలి


**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:రైతు సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల ధ్యేయమని, ఆ దిశగా రైతుల సంక్షేమానికి పాటుపడాలని కొత్తగా బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ శాఖ అధికారి బాలగంగాధర్ రెడ్డిని, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టిన ఏఓ ని బిజెపి నాయకులు కలిసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు రైతులకు అందేలా కృషి చేయాలని, పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సకాలంలో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత, నాయకులు మునగల రాము, గండి దేవస్థానం సభ్యుడు గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మేధావుల ఫోరం స్టేట్ జాయింట్ సెక్రటరీగా మయూరి రఘునాథ రెడ్డి

**- శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలు**






మదనపల్లె (ప్రజా సీమ) : వైఎస్సార్సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణానికి చెందిన మయూరి రఘునాథ్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది.ఇందులో భాగంగా శుక్రవారం వైసీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు శీలం రమేష్,ఎస్టీ సెల్ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఆవుల మల్లికార్జున,జిల్లా విద్యార్థి విభాగం ఈసీఎం గుదిటి చరణ్,సి.సుధాకర్,చిన్నా,గోవర్ధన్,ఉదయ్,అరవింద్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువావతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శీలం రమేష్,ఆవుల మల్లికార్జునలు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న రఘునాథ రెడ్డికి రాష్ట్రస్థాయి పదవి కేటాయించడం హర్షణీయమన్నారు.పార్టీకి ఆయన చేసిన సేవలకు తగిన గౌరవం లభించిందన్నారు.ఈ పదవికి ఆయన వన్నె తీసుకోస్తారని,ఆయన సారధ్యంలో మేధావుల విభాగం బలోపేతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం మయూరి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తనకు పార్టీలో సముచిత స్థానం కల్పించడం ఆనందంగా ఉందన్నారు.రాష్ట్రస్థాయి పదవి కేటాయించిన వైకాపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ చింతల రామచంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఇతర పార్టీ ప్రముఖులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని,త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలు,2029 శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఏపీ ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తన సంకల్పమని వెల్లడించారు.వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన మయూరి రఘునాథరెడ్డికి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

# పాత్రికేయుల సమస్యల పై జాప్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ కు వినతి

**-పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ అంశాలను పరిశీలిస్తాం**

**-సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేష్ కుమార్ హామీ**





సిద్దవటం ( ప్రజా సీమ ):రాష్ట్ర సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ గారిని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) జిల్లా నాయకులు కడప ఆర్ ఒ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం జాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆర్ వి సూర్యనారాయణ రెడ్డి కడప జిల్లా అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రతిసారి ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ప్రభుత్వాలు హామీలు ఇవ్వడం, ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించడం అనంతరం ఆ ప్రక్రియను మధ్యలోనే నిలిపివేయడం వల్ల పాత్రికేయులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని వివరించారు. స్టేట్ పాలసీ పేరుతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీనికి చరమగీతం పాడి వెంటనే ప్రక్రియను పునఃప్రారంభించాలని కోరారు.పాత్రికేయ వృత్తిలో దీర్ఘకాలంగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఇంటి స్థలం పొందని జర్నలిస్టులకు నిబంధనల పేరుతో ఇబ్బందులు కలిగించకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, గృహ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆర్థిక భద్రత కోసం జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. జాప్ స్టేట్ జనరల్ సెక్రటరీ కడప జిల్లా అధ్యక్షులు తోపాటు జిల్లా ఉపాధ్యక్షులు ఎం నగేష్ నాయుడు , భరత్ కుమార్ రెడ్డి, రామాంజనేయులు, రామ ప్రతాప్ రెడ్డి తదితరులు కలిసి తెలియజేయడం జరిగింది. జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన జాప్ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.

# కొత్త ఏఓ కు ఘన స్వాగతం, పాత ఏఓ కు ఘన సన్మానం

**- ఫెర్టిలైజర్స్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:మైదుకూరు నుంచి బదిలీపై వచ్చిన వేంపల్లె మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ, అలాగే ఇక్కడ నుంచి మైదుకూరుకు బదిలీ అయిన వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. శుక్రవారం పులివెందుల ప్రాంతీయ వ్యవసాయ శాఖ ఏడిఏ ప్రభాకర్ రెడ్డి సమక్షంలో కొత్త ఏఓ బాలగంగాధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వేంపల్లె ఫెర్టిలైజర్స్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. బదిలీ అయిన శివశంకర్ రెడ్డిని కలిసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఏఓ బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అభివృద్ధి పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఎరువుల దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్, రికార్డులు సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల ఏఓ చంద్రశేఖర్ రెడ్డి, వేంపల్లె ఏఇఓ మల్లికార్జున, అగ్రికల్చర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

దినపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక



# డ్రగ్స్ రహిత జిల్లాగా అన్నమయ్యను తీర్చిదిద్దడమే లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం




మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లాలో యువత భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్న మాదకద్రవ్యాల మహామ్మారిని పూర్తిగా రూపుమాపి,జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యంగా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కదలాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పిలుపునిచ్చారు.శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్ కార్యాలయంలోని వీసీ హాల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి (ఎన్-కార్డ్) సమీక్షా సమావేశంలో వారు పాల్గొని,జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై తీసుకుంటున్న చర్యలను సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గంజాయి నెట్‌వర్క్‌లపై నిరంతర నిఘా ఉంచామని,గతంలో నమోదైన కేసులు,నిందితుల నడవడికలను విశ్లేషిస్తూ ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు.యువతను ఈ వ్యసనాల నుంచి కాపాడేందుకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే విక్రేతలపై అత్యంత కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతోపాటు మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు శాఖ మూడు ప్రత్యేక ఆపరేషన్లను అత్యంత కట్టుదిట్టంగా అమలు చేస్తోందని వివరించారు.ఇందులో భాగంగా ఆపరేషన్ వజ్రప్రహార్ ద్వారా పట్టణాలు,గ్రామాల్లోని అనుమానిత ప్రాంతాలపై ఆకస్మిక దాడులు చేస్తూ ప్రతి వీధిపై నిఘా పెంచామన్నారు.అలాగే విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాలు చేరకుండా ఆపరేషన్ సేఫ్ జోన్ క్యాంపస్ ద్వారా కోప్టా చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని,విద్యార్థుల్లో చైతన్యం తెస్తున్నామని చెప్పారు.ఆపరేషన్ గరుడ ద్వారా మెడికల్ షాపుల్లో నిషేధిత మందుల విక్రయాలపై ఈగిల్ సెల్ నిరంతరం నిఘా ఉంచిందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా,మండల స్థాయిలోని పీడీ డీఆర్‌డీఏ,మెప్మా,సచివాలయ సిబ్బంది, ఏపీఎంఎన్ఎన్,వెలుగు సిబ్బందితోపాటు వీపీఓలు,ఎస్ హెచ్‌ఓలు పూర్తి సమన్వయంతో గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజల్లో మరియు విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 112తోపాటు,గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగిల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.పదేపదే మాదకద్రవ్యాల రవాణా,విక్రయాలకు పాల్పడే పాత నేరస్థులపై పీఐటీ ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కఠినంగా జైలుకు పంపుతామని ఆదేశించారు.తమ పరిసరాల్లో డ్రగ్స్ అక్రమ విక్రయాలు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు గానీ,100/112 నెంబర్లకు గానీ లేదా ఈగిల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు గానీ సమాచారం అందించి సహకరించాలని కోరారు.ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి,ఎక్సైజ్ ఏఎస్పీ వై.జోగేంద్ర,మదనపల్లి డీఎస్పీ బి.పావని,వివిధ శాఖల అధికారులు మరియు ఈగిల్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా 'అట్లుంటది మనతోని' సినిమా షూటింగ్ ప్రారంభం

## - వినోదాత్మక ప్రేమ కథాచిత్రమని దర్శకులు రామ్ సుంకర వెల్లడి

## - పోస్టర్స్ ఆవిష్కరించిన చిత్రబృందం






మదనపల్లె (ప్రజా సీమ) : 'అట్లుంటది మన తోని' చలన చిత్రం శుక్రవారం మదనపల్లె పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ యోగ భోగేశ్వర స్వామి ఆలయంలో లాంఛనంగా షూటింగ్ ప్రారంభమైంది.అనంతరం స్థానిక సొసైటీ కాలనీలోని కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సినిమా దర్శకులు,హీరో హీరోయిన్,నిర్మాతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిత్ర దర్శకులు రామ్ సుంకర మాట్లాడుతూ ఈ చిత్రం వినోదాత్మక ప్రేమకథా చిత్రంగా తెరకెక్కించడం జరుగుతుందని తెలిపారు.ఇందులో కథానాయకగా ముంబయికి చెందిన రిచా జోషి,కథా నాయకుడిగా వినయ్ నటిస్తున్నారని తెలిపారు.అంతే కాకుండా చలనచిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు పొందిన నటులు ఈ చిత్రంలో నటించబోతున్నారని చెప్పారు.మదనపల్లె పరిసర ప్రాంతాల్లో ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నామని,అలాగే ఇతర ప్రాంతాల్లో పాటలు తీయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి కుటుంబంలో అందరూ కలిసి చూడదగ్గ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు.ఈ చిత్రం హీరో,హీరోయిన్ వినయ్,రిచాజోషిలు మాట్లాడుతూ మొదటిసారిగా వెండితెర మీద హీరో హీరోయిన్లుగా రాబోతున్నట్లు తెలిపారు.ఇందుకు అవకాశం కల్పించిన చిత్ర నిర్మాతకు దర్శకులకి ధన్యవాదాలు తెలిపారు.ఈ చిత్రం ప్రేక్షకుల మనసును దోచుకుని మంచి చిత్రంగా గుర్తింపు పొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.చిత్ర నిర్మాత రాటకొండ రవితేజ నాయుడు మాట్లాడుతూ చిత్ర నిర్మాణంలో అన్ని అంశాలను పరిగణలోనికి తీసుకొని ఎక్కడ రాజీపడకుండా,మంచి చిత్రం ప్రేక్షకుల ముందుకు తీసుకురావటం జరుగుతుందన్నారు.ఈ చిత్రం ద్వారా మదనపల్లెకు చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మహానాడు విజయంతో తెదేపా శ్రేణులలో సరికొత్త జోష్

## - టిడిపి 9వ వార్డు ఇంఛార్జి రాటకొండ భారతి హర్షం

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంపై ప్రశంసలు



మదనపల్లె (ప్రజా సీమ) : స్త్రీ శక్తి అనే థీంతో నిర్వహించిన మహానాడు - 2026 రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం కావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని మదనపల్లి పట్టణం,9వ వార్డు ఇంఛార్జి రాటకొండ భారతి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ డిజిటల్ విధానంలో 1875 క్లస్టర్ల పరిధిలో జరిగిన ఈ మహానాడు సరికొత్త చరిత్ర సృష్టించిందన్నారు.మదనపల్లి పట్టణంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో నాలుగు క్లస్టర్లలో జరిగిన మహానాడుకు విశేష స్పందన లభించిందన్నారు.అన్నిచోట్లకు ఆయన హాజరై టిడిపి శ్రేణులు జోష్ నింపారని కొనియాడారు.ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్,ఇతర ప్రముఖులు తమ ప్రసంగాలతో తెలుగుదేశం పార్టీ గొప్పతనాన్ని,రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన విధానాన్ని చక్కగా వివరించారన్నారు.స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఓ కారణజన్ముడని ఆయన ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.స్త్రీ శక్తి పథకంతో మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం జరిగిందని మహానాడుకు అదే థీంను పెట్టడం,మహిళలకు కూటమి ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు.ఇక పరిణయ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మహానాడుకు విచ్చేసి జయప్రదం చేసిన పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఇదే స్ఫూర్తితో పనిచేసి పార్టీ కార్యక్రమాలను దిగ్విజయం ఆమె స్పష్టం చేశారు.

# ఎన్‌హెచ్-71 పరిహార చెల్లింపులను త్వరితగతిన పరిష్కరించాలి

## - ప్రభావిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు

## - జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ వెల్లడి







మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి మండలం వెంకప్ప కోట గ్రామ పరిధిలో మదనపల్లి - పీలేరు సెక్షన్‌కు సంబంధించిన ఎన్‌హెచ్-71 రహదారి పనుల్లో పెండింగ్‌లో ఉన్న పరిహార చెల్లింపుల అంశాలను శుక్రవారం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మదనపల్లి సబ్ కలెక్టర్ మరియు ఎన్‌హెచ్-71 సైట్ ఇంజినీర్‌తో కలిసి సంబంధిత ప్రాంతాలను సందర్శించి భూ స్వాధీనం,పరిహార చెల్లింపులు,పెండింగ్ సమస్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రభావిత రైతులు,భూ యజమానుల నుంచి వచ్చిన అభ్యర్థనలు,ఫిర్యాదులను తెలుసుకొని సంబంధిత అధికారులతో చర్చించారు.భూ స్వాధీనం కారణంగా ప్రభావితమైన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పెండింగ్‌లో ఉన్న చెల్లింపుల అంశాలను త్వరితగతిన పరిశీలించి అర్హులైన వారికి ఆలస్యం లేకుండా పరిష్కారం కల్పించాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రహదారి అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ప్రజల అభ్యంతరాలు,సమస్యలను సానుభూతితో పరిశీలించి తగిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,సంబంధిత రెవెన్యూ అధికారులు,ఎన్‌హెచ్‌ఏఐ ప్రతినిధులు,ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుభాషపై టిడిపి, వైకాపా దొందూ దొందే

## - ఏపిసిసి మీడియా చైర్మన్ డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:తెలుగుభాష విషయంపై టిడిపి, వైకాపా లది దొందూ దొందే అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, వైకాపా అధినేత జగన్ ఇద్దరు కూడా తెలుగుభాష విధ్వంసకులేనని ధ్వజమెత్తారు. గత కొద్ది సంవత్సరాల వరకు తెలుగుభాష ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో ఐదో స్థానంలో ఉండేదన్నారు. ప్రస్తుతం ఏడో స్థానానికి దిగజారిందని తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 2500 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం కలిగిన అతి ప్రాచీనమైన భాష తెలుగుభాష అన్నారు. తెలుగుభాషను ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అనే ఒక విదేశీయుడైన నికోలాస్ కాంటి ప్రస్తుతించాడని, తెలుగుభాషను సుందర తెలుగు అని ప్రఖ్యాత తమిళ కవి సుబ్రమణ్య భారతీ కీర్తించారన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అనే సాహితీ సమరాంగన సార్వభౌముడైన శ్రీకృష్ణ దేవరాయలు ప్రశంసించారన్నారు. తెలుగుభాష, సాహిత్యం, లలిత కళలు, జానపద విజ్ఞానంలో పరిశోధనలు, ప్రత్యేక కోర్సుల కోసం 1985లో మాజీ సిఎం ఎన్టీఆర్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించారన్నారు. అధికార భాషగా తెలుగును ఎన్టీఆర్ సమర్థవంతంగా అమలు చేశారన్నారు. ఎన్టీఆర్ తన జీవితాంతం తెలుగు భాషాభివృద్ధికీ మనసా, వాచా, కర్మణా త్రికరణ శుద్ధిగా కృషి చేశారన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఆంధ్రప్రదేశ్ లో తెలుగుభాష రోజు రోజుకు తన ప్రతిష్టను, విశిష్టతను కోల్పోతూ ఉందన్నారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ వైకాపా ప్రభుత్వం జీఓ 85 జారీ చేసిందని, ఇది ఒక చారిత్రాత్మక తప్పిదమన్నారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆ జీఓ ను కొనసాగిస్తూ ఉండడం మరో చారిత్రక తప్పిదమని తులసిరెడ్డి అన్నారు. ఆ జీఓ కారణంగా 2026 పదోతరగతి పరీక్షల్లో 95 శాతం మంది విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో పరిక్షలు రాశారని, మిగతా ఐదు శాతంలో తమిళ్, కన్నడ, ఒరియా, ఉర్దూ, సంస్కృతం, తెలుగు మాధ్యమ విధ్యార్థులు ఉన్నారన్నారు. దీనిని బట్టి చూస్తే ఆంధ్రప్రదేశ్ లో తెలుగుభాష దుస్థితి స్పష్టమవుతోందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే అచిర కాలంలో తెలుగుభాష చదివేవారు, రాసేవారు, మాట్లాడేవారు ఉండరన్నారు. తెలుగుజాతి పట్ల చంద్రబాబు ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం, అభిమానం ఉన్నా జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీఓ 85 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉద్యోగాల్లో, ఉన్నత విద్యా ప్రవేశాల్లో రెండు శాతం అదనపు మార్కులు కలపాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, బండారు వెంకటేషు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీసుల అగ్ర ప్రాధాన్యం

## -సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత అవసరం
## -కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్






కడప, మే 29 (ప్రజాసీమ): మహిళలు, చిన్నారుల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారి రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ పూర్తి స్థాయిలో అండగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ తెలిపారు. 'ఆపరేషన్ దండయాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రిమ్స్ మెడికల్ కాలేజ్ సెమినార్ హాలులో వైద్య, దంత వైద్య, నర్సింగ్ విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, గత రెండేళ్లలో 44 కేసుల్లో పలువురికి జీవిత ఖైదుతో పాటు వివిధ కాలపరిమితి జైలు శిక్షలు విధించబడినట్లు తెలిపారు. అలాగే లైంగిక నేరాలకు పాల్పడిన 197 మందిపై సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరిచి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. మిస్సింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, గత పదేళ్లలో నమోదైన 4209 కేసుల్లో 4121 కేసులను ఛేదించినట్లు వెల్లడించారు. డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం బాధ్యతాయుతంగా ఉండాలని, సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, అధ్యాపకులు లేదా పోలీసులను వెంటనే సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112, శక్తి యాప్, శక్తి టీమ్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.ప్రకాశ్ బాబు, ఏపీపీ ఉమారాణి, రిమ్స్ వైస్ ప్రిన్సిపాల్ డా. నాగశ్రీలత, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో ఉచిత వైద్యశిబిరం విజయవంతం

## - అధ్యాపకులు,విద్యార్థుల కు వైద్యపరీక్షలు





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు మిట్స్ ఎన్ఎస్ఎస్ విభాగం మరియు మదనపల్లికి చెందిన సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని స్వాస్థ హాస్పిటల్ సంయుక్తంగా ఉచిత హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ శిబిరంలో యూనివర్సిటీ విద్యార్థులు,బోధనా మరియు బోధనేతర సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నేటి జీవనశైలిలో పని ఒత్తిడి,సమయపాలన లేకుండా ఆహారం తీసుకోవడం,వ్యాయామం చేయకపోవడం మరియు చెడు అలవాట్ల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ పోషకాహారం తీసుకోవడం,ప్రతిరోజూ వ్యాయామం చేయడం,కనీసం ఆరు గంటలపాటు నిద్రకు సమయం కేటాయించడం వంటి మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని,సమయానికి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని పేర్కొన్నారు.స్వాస్థ హాస్పిటల్ నుండి వచ్చిన డాక్టర్ శశికళ (జనరల్ మెడిసిన్),డాక్టర్ శ్వేత మహేశ్వరీ (గైనకాలజీ),డాక్టర్ కీర్తిష్ (ఆర్థోపెడిక్) విభాగాలకు చెందిన వైద్యులు విద్యార్థులు మరియు సిబ్బందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ టి.జి రవి కుమార్,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నయ్య,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వెండి రత్నాల యజ్ఞోపవేతము

## -విరాళంగా అందజేసిన ప్రముఖ న్యాయవాది మరియు బిజెపి నాయకులు తోట శ్రీనివాస ధీరజ్





రాజంపేట, (ప్రజాసీమ):రాజంపేట మండలం, బోయినపల్లె నందు ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వెండి రత్నాల యజ్ఞోపవేతమును ప్రముఖ న్యాయవాది మరియు బిజెపి నాయకులు తోట శ్రీనివాస ధీరజ్ విరాళంగా అందచేయడం జరిగింది. ఈ వెండి రత్నాల యజ్ఞోపవేతమును దేవాలయ ప్రధాన అర్చకులు రఘునాథ్ కి మరియు దేవాలయ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కి ధీరజ్ అందజేయడం జరిగింది. అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస సేవా సమితి అధ్యక్షులు మరియు వేదా వెంచర్ అధినేత పసుపులేటి శ్రీనివాసులు, బాలరాజు సుధా , బిజెపి యువ నాయకులు కొల్లా తులసీరామ్ నాయుడు, శ్యామనబోయిన వెంకటేశ్వర్, ముత్యాలపాటి ప్రభాకర్ రాయల్, పెన్నిధి వర్మ, అభినవ రెడ్డి, కొమ్మినేని వెంకట కిషోర్ రాయల్ మరియు భక్తాదులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎస్.ఐ.ఆర్ పై జిల్లాస్థాయి సమావేశం

## - హాజరైన వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం మదనపల్లెలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో శుక్రవారం జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు.ప్రతి అర్హుడైన ఓటరుకి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పొరపాట్లు,అనవసర తొలగింపులు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బిఎల్ఓలకు జియో ట్యాగింగ్ విధానం అమలు చేయాలని కోరారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ బూత్ స్థాయిలో సరైన సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజకీయ పార్టీల సూచనలు,అభిప్రాయాలను ఎన్నికల అధికారులు పరిగణనలోకి తీసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఆపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పలు సూచనలు,డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వి.ఎస్ రెడ్డి జిల్లా కలెక్టరుకి అందజేశారు.

# మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

## - సీఎం చంద్రబాబు,నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం
## - హాజరైన జిల్లా అధ్యక్షులు సుగవాసి,ఎమ్మెల్యే షాజహాన్ బాషా






మదనపల్లె (ప్రజా సీమ) : 27,28 తేదీలలో తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జన్మదిన పురస్కరించుకొని వర్చువల్ విధానంలో నిర్వహించిన మహానాడులో మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఇస్తున్నట్లు ప్రకటించడంతో శుక్రవారం మదనపల్లి పట్టణంలోని దేవతా నగర్ పార్లమెంట్ తెదేపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబుతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున తెలుగుదేశం కుటుంబ సభ్యులు మహిళలు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి నియోజవర్గ స్థాయి గ్రామస్థాయిలో వివిధ హోదాలలో ఉన్న మహిళలతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తొలుత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మహిళలకు తండ్రి ఆస్తులు హక్కు కల్పించడం జరిగిందని,చంద్రబాబు నాయుడు పాలనలో మహిళలకు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి దీపం కనెక్షన్లు అందించారని,2026 మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చాలా సంతోషించేదగ్గ విషయమన్నారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రామకృష్ణ మాట్లాడుతూ మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు,కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రస్తుతం మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం ఓ వరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.ఎం ఫర్వీన్ తాజ్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,ఆర్టీసీ 1,2 డిపోల జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి,నవీన్ చౌదరి,చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు తలారి రాధ,అధికార ప్రతినిధి విజయమ్మ,మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి, లక్ష్మీదేవి,జాఫరున్నిషా,రాటకొండ భారతి,శ్రీరామ నాగమణి,వేంపల్లి భారతి నాయుడు,భావన బాబ్జి, పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

## - మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్

## - పోరాటం చేస్తున్న విద్యార్థులకు అభినందలు



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని,ఇది మెగా డీఎస్సీ కాదు,మెగా అవినీతి అని వస్తున్న ఆరోపణలపై కూటమి ప్రభుత్వం తన నిజాయితీ నిరూపించుకోవడానికి సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు.శుక్రవారం మదనపల్లె ఆర్టీసీ బస్టాండు సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డీఎస్సీ అక్రమాలపై వైకాపా విద్యార్థి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం అవెన్యూ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వైకాపా విద్యార్థి విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కిషోర్ దాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ భరత్,మదనపల్లె నియోజకవర్గ అధ్యక్షులు అశోక్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి హేమంత్ కుమార్,రామచర్లపల్లి పవన్,అంజి,వరుణ్,సాయి చరణ్,హర్షిత్,ప్రశాంత్ (మండల అధ్యక్షులు,విద్యార్థి విభాగం),రమణ, చందు,రెడ్డి దీపక్,భగవాన్,చైతన్య,అభిషేక్,సృజన్ తోపాటు రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, మండల కమిటీ నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు, యువకులు నిరుద్యోగులు మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మదును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు డీఎస్సీ అవకతవకలపై నిస్సార్ అహమ్మదుకు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకుల పోరాటాన్ని నిస్సార్ అహమ్మద్ కొనియాడారు.మెగా డీఎస్సీపై పోరాటం కూటమి ప్రభుత్వం అవినీతిపై పోరాటమని వారిని అభినందించారు.ఈ వివాదానికి సంబంధించిన నిస్సార్ అహమ్మద్ పలు ప్రశ్నలు లేవనెత్తారు.డీఎస్సీ పరీక్షల నిర్వహణ,మార్కుల వెల్లడి,స్పోర్ట్స్ కోటా మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణలో అవకతవకలు జరిగాయని,దీనిపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.మెరిట్ లిస్ట్ మాయం,స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు ఉద్యోగాలను అమ్ముకున్నానే ఆరోపణలు వచ్చాయని వాటిపై విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ స్పష్టమైన సమాచారాన్ని ఇవ్వాలన్నారు.ఆరోపణల నేపథ్యంలో రాజీనామా చేసి విచారణ కోరే దుమ్ముందా లోకేష్ అని ప్రశ్నించారు.అక్రమాలపై సిబిఐ దర్యాప్తు జరిపించాల్సిందేనని విద్యాశాఖ కమిషనను ను ఇప్పటికే వైకాపా ప్రజాప్రతినిధులు కోరిన విషయాన్ని గుర్తు చేశారు.ఎస్.ఈ.ఆర్.టీలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి డీఎస్సీ పరీక్ష రాసి ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకోవడం,అతన్ని ఉద్యోగం నుంచి తొలగించడం,మెరిట్ లిస్ట్ మాయం చేయడం,స్పోర్ట్స్ కోటాలో అక్రమాలే ఇందుకు నిదర్శనమని మండిపడ్డారు.డీఎస్సీ అక్రమాల ద్వారా నిజమైన,నిరుపేద,కష్టపడి పరీక్ష రాసిన వారికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# జనసేనలోకి టీ సుండుపల్లి ఎన్నారైలు









రాజంపేట (ప్రజా సీమ) కువైట్ దేశంలో జనసేనలోకి రాజంపేట నియోజకవర్గ పరిధిలోని టీ సుండుపల్లి మండలానికి చెందిన పలువురు ఎన్నారైలు చేరారు.కువైట్ లో రాజంపేట పార్లమెంట్ పరిధిలోని టి.సుండుపల్లె మండలం తిమ్మసముద్రం గ్రామ ఎన్నారై లు జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ భావజాలం నచ్చి , ఆయన ఆశయసిద్దాంశాల కోసం, సమాజానికి ఏదో చేయాలనే సంకల్పంతో పనిచేస్తూ ఉన్న పవన్ కళ్యాణ్ తో కలిసి నడవాలనే ఉద్దేశంతో కువైట్ లో జనసైనికులందరినీ ఏకతాటిపైకి తీసుకుని వస్తూ జనసైనికుల ప్రేమాభిమానాలతో ముందుకు వెళుతున్న జనసేనపార్టీ కువైట్ టీం అధ్యక్షులు శ్రీ యర్రంశెట్టి హరిబాబు రాయల్ ఆధ్వర్యంలో టి.సుండంపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామ ఎన్నారై లు టి.సుండుపల్లి శ్రీనివాసులు, ఉమ్మడిశెట్టి నాగరాజు, టి.సుండుపల్లి రామ్మూర్తి, టి.సుండుపల్లి సునీల్ కుమార్, లగిశెట్టి సిద్దయ్య, సుంకర రాజేంద్ర బాబు, జె.జయచంద్రనాయుడు, ఉగ్రారపు నాగరాజు, రైల్వే కోడూరు నియోజకవర్గం లోని శెట్టిగుంట గ్రామ యువ నాయకుడు కోలా ప్రతాప్ తదితరులు జనసేనపార్టీ లోకి చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా హరి రాయల్ మాట్లాడుతూ జనసేనాని మీద నమ్మకంతో పవనన్న అడుగు జాడల్లో నడవడానికి ముందు కు వచ్చిన అందరికీ జనసేన కండువా వేసి ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలుపుతూ సుండుపల్లె మండలం నుంచి పది కుటుంబాలు జనసేనపార్టీ లోకి రావడం సంతోషంగా ఉందని మనమంతా ఇలాగే ఐకమత్యంతో ముందుకు సాగుతూ రానున్న లోకల్ బాడీ ఎలక్షన్లో మన సత్తా చాటుతూ అదే నూతనోత్తేజంతో 2029 సార్వత్రిక ఎన్నికల్లో కూడా విజయఢంకా మ్రోగించి పవనన్నకి అండగా నిలబడాలని తెలియజేశారు..జనసేనాని నిర్ణయం ఏదైనా సరే ఆయన మాటకి కట్టుబడి పనిచేయడమే మన కర్తవ్యం అని సందేశాన్ని జనసైనికులకు అందించారు. జనసేనపార్టీ కువైట్ టీం అధ్యక్షులు యర్రంశెట్టి హరిబాబు రాయల్ తో పాటు ఉపాధ్యక్షులు గ్రంధి ప్రసాద్ రాయల్ , తోట చెంగల్రాయుడు , శిరి శెట్టి మల్లికార్జున రాయల్ , బల్లేపల్లి శ్రీనివాస్, చవాకుల శేఖర్, ధరణి ప్రదీప్ రాయల్, సాయం పవన్ రాయల్ , అంకిపల్లి శ్రీను , నల్లంశెట్టి నాగరాజు, నల్లంశెట్టి నాగేష్, మహేంద్ర రాయల్ , మధు రాయల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వర్చువల్ మహానాడు విజయవంతం

## -సిద్ధవటం టిడిపి శ్రేణులకు అభినందనలు

## -సిద్ధవటం మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర





సిద్ధవటం( ప్రజా సీమ) రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన వర్చువల్ మహానాడును విజయవంతం చేసిన సిద్ధవటం మండల నాయకులు, కార్యకర్తలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వీరనాల రామచంద్ర, సిద్ధవటం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తెలిపారు.రెండు రోజుల పాటు జరిగిన ఈ వర్చువల్ మహానాడులో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేసి మహానాడును విజయవంతం చేశారని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వం, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ గారి యువ నాయకత్వంతో పార్టీ మరింత బలోపేతం అవుతోందని తెలిపారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. "తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తే పార్టీకి అసలైన బలం... నాయకత్వం చూపిన మార్గంలో ముందుకు సాగుతూ పార్టీ విజయానికి అందరూ కృషి చేయాలి" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహానాడు విజయవంతానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళా విభాగ నాయకులు మరియు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## -తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





రాజంపేట,మేజర్ న్యూస్;ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులను జగన్ మోహన్ రాజు స్వీకరించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని,ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపుతామని చమర్తి స్పష్టం చేశారు.అదేవిధంగా భూ సమస్యలు/వీటితోపాటు మౌలిక సదుపాయాల కల్పన,పెన్షన్స్,డ్రైనేజ్,రోడ్డు నిర్మాణం వంటి సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విస్తరిస్తున్న బెల్ట్ షాపులు

## -యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం



పెనగలూరు (ప్రజా సీమ ):గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం అనుమతి లేని ఈ అక్రమ మద్యం విక్రయ కేంద్రాలు గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా యువత, కూలీ వర్గాలు ఈ మద్యానికి బానిసలవుతూ కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి.సాయంత్రం వేళల్లో గ్రామాల్లోని కొంతమంది వ్యక్తులు ఇళ్ల వద్దే లేదా చిన్న దుకాణాల రూపంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీంతో పాఠశాలలు, దేవాలయాల సమీపాల్లో కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బెల్ట్ షాపుల కారణంగా గ్రామాల్లో గొడవలు, కుటుంబ కలహాలు, రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. మహిళా సంఘాలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "బెల్ట్ షాపుల నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలి. యువత భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలి" అని కోరుతున్నారు.ఇక స్థానిక ఎక్సైజ్ అధికారులు మాత్రం అక్రమ మద్యం విక్రయాలపై నిరంతరం నిఘా ఉంచామని, బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.






# సుహాసిని ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదేనా? 63ఏళ్ల వయసులోనూ ఫుల్ ఎనర్జీ!



వయసు పెరిగేకొద్దీ చాలామంది తమ శారీరక చురుకుదనాన్ని తగ్గించుకుంటారు. కానీ కొందరు మాత్రం వయసును నెంబర్ గానే తీసుకుని కొత్త విషయాలను నేర్చుకుంటూ జీవితాన్ని ఆస్వాదిస్తుంటారు. అలాంటి వారిలో ప్రముఖ నటి సుహాసిని మణిరత్నం ఒకరు. 63 ఏళ్ల వయసులో కూడా ఆమె జుంబా, సాల్సా వంటి డాన్స్ ఫార్మ్స్‌తో పాటు 63 ఏళ్ల వయసులో భరతనాట్యం నేర్చుకోవడం ప్రారంభించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. రీసెంట్ గా రైటర్ సుధా మీనన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న సుహాసిని తన ఫిట్‌నెస్ జర్నీ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

"నేను జుంబా చేస్తాను. సాల్సా చేస్తాను. 63 ఏళ్ల వయసులో భరతనాట్యం నేర్చుకోవడం మొదలుపెట్టాను. నా టీచర్ మీరు అరంగేట్రానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కానీ నేను ప్రేక్షకుల కోసం కాదు, నా కోసం నేనే నాట్యం చేస్తున్నానని" చెప్పానంటూ సుహాసిని చెప్పిన మాటలు ఎంతో మందిని ప్రేరేపిస్తున్నాయి. వయసు పెరిగినా కొత్తగా నేర్చుకోవాలనే తపన ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆమె మరోసారి నిరూపించారు. ముఖ్యంగా భరతనాట్యం వంటి కఠినమైన శాస్త్రీయ నృత్యాన్ని ఈ వయసులో ప్రారంభించడం ఎంతో మందికి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఆరోగ్య నిపుణులు కూడా సుహాసిని నిర్ణయాన్ని ప్రశంసిస్తున్నారు. వయసు ఒక్కటే పరిమితి కాదు. వ్యక్తిగత ఫిట్‌నెస్, మెడికల్ హిస్టరీ ముఖ్యమైనవి. భరతనాట్యం వంటి నృత్యాలకు శరీర బలం, సమతుల్యత, ఫ్లెక్సిబిలిటీ అవసరమని, సరైన మార్గదర్శకత్వంలో క్రమంగా నేర్చుకుంటే ఇవి కండరాల బలం పెంచడంతో పాటూ మొబిలిటీ మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు. అయితే ఒక్కసారిగా ఎక్కువగా ప్రాక్టీస్ చేయడం వల్ల మోకాళ్లు, కాళ్ల మడమలు, నడుముపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా భరతనాట్యంలో ఉండే డీప్ నీ బెండ్స్, స్టాంపింగ్ మూమెంట్స్, ఫుట్‌వర్క్ కారణంగా మోకాళ్ల సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని కూడా వారు సూచిస్తున్నారు. అయితే సరైన టెక్నిక్, క్రమశిక్షణ, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టితే డ్యాన్స్ వయసుతో సంబంధం లేకుండా జీవితానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. డాన్స్ కేవలం వినోదం మాత్రమే కాదు, అది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కాగా సుహాసిని చెప్పిన తాను ఆడియన్స్ కోసం కాదు, తన కోసమే డాన్స్ చేస్తున్నాననే మాటలు జీవితాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప సందేశంగా మారాయి.

# పాలరాతి శిల్పంలా మెరిసిపోతున్న జాన్వీ కపూర్!



దివంగత నటీమణి.. అందాలతార అతిలోకసుందరి శ్రీదేవి గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో నటనతో యావత్ దేశ ప్రజలను తన అభిమానులుగా మార్చుకుంది.. అలాంటి ఈమె మన మధ్య లేకపోయినా ఆమె లేని లోటును ఆమె కూతురు జాన్వీ కపూర్ భర్తీ చేసే ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. అలా నటనతోనే కాదు అందాలతో ఆకట్టుకుంటూ తల్లిని తలపిస్తూ అభిమానులకు మంచి ఎంటర్టైన్మెంట్ ఇస్తోంది ఈ ముద్దుగుమ్మ. బాలీవుడ్లో పలు సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన జాన్వీ కపూర్ తెలుగులో కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర చిత్రం ద్వారా తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలకరించి.. తెలుగు అభిమానుల హృదయాలను దోచుకుంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించిన జాన్వి కపూర్.. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్గా అవకాశం దక్కించుకుంది.ఇందులో అచ్చియమ్మ అనే పల్లెటూరి అమ్మాయి పాత్రలో నటిస్తోంది జాన్వీ కపూర్. జూన్ 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో వరుస ప్రమోషనల్ కార్యక్రమాలను చేపట్టారు చిత్ర బృందం. అందులో భాగంగానే ఎవరికి వారు సినిమా విశేషాలను పంచుకుంటూ ఆకట్టుకుంటున్నారు. ఒకవైపు అప్పలసూరి పాత్రతో మరోసారి తనను తాను నిరూపించుకోవడానికి సిద్ధమైన జగపతిబాబు వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తుంటే.. ఇటు అందాల తార జాన్వీ కపూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా లేటెస్ట్ ట్రెండీ ఔట్ఫిట్స్ తో అటు ఫ్యాషన్ ప్రియులను ఇటు ప్రమోషన్స్ తో సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అలా తాజాగా మరో ట్రెండీ ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది జాన్వీ కపూర్.. తాజాగా అనామికా ఖన్నా డిజైన్ చేసిన తెలుపు రంగు ఐవరీ చీరను ధరించింది. తెల్లని పలుచని వస్త్రంపై చక్కటి హెవీ ఎంబ్రాయిడరీ డిజైన్ చేశారు. స్కాల్లప్ లేస్ డీటెయిల్ తో ఈ చీరను పూర్తి చేశారు. దీనికి కాంబినేషన్లో అంతే హెవీగా డిజైన్ చేసిన స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించి ఆకట్టుకుంది. ఇక జుట్టును వేవ్ చేసిన ఈమె.. వైట్ గోల్డెన్ మిక్స్ చెవి దిద్దులను ధరించింది. నెక్ ను సింపుల్గా, బోసిగా ఉంచేసిన ఈమె.. ఈ లుక్కులో చూస్తుంటే పాలరాతి శిల్పం లా చెక్కబడిందేమో అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ఈ వైట్ చీరలో తన బుగ్గలు బ్లష్ అవుతుంటే.. తన అందమైన మోముతో అభిమానులను ఆకట్టుకుంది జాన్వీ కపూర్.

# విజువల్స్‌కే కాదు.. కథలకూ రెడీ అయిన రత్నవేలు!



సినిమాటోగ్రఫీ అంటే కేవలం అందమైన ఫ్రేములు కాదు, కథకు ప్రాణం పోసే విజువల్ భాష. ఆ భాషను అత్యంత బలంగా మాట్లాడగలిగిన టెక్నీషియన్లలో ఆర్. రత్నవేలు పేరు ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రతి సినిమాకు కొత్త టెక్స్చర్, కొత్త మూడ్, కొత్త విజువల్ ఐడెంటిటీ ఇవ్వడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం దక్షిణాది సినీ పరిశ్రమలోనే కాదు, ఇండియన్ సినిమాలో కూడా ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇప్పుడు అలాంటి స్టార్ సినిమాటోగ్రాఫర్ త్వరలోనే డైరెక్టర్ గా మారి మెగా ఫోన్ పట్టబోతున్నారనే వార్త ఇండస్ట్రీలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే మూడు కథలను సిద్ధం చేసుకున్న రత్నవేలు, వాటిలో ఒక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌ను తన డెబ్యూ ప్రాజెక్ట్‌గా తెరకెక్కించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. కెమెరా వెనుక ఎన్నో ప్రపంచాలను సృష్టించిన వ్యక్తి, ఇప్పుడు కథ చెప్పే బాధ్యతను కూడా స్వయంగా తీసుకోవాలని నిర్ణయించుకోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఆయన విజువల్ సెన్స్‌ను చూసిన ప్రేక్షకులు, డైరెక్టర్ గా రత్నవేలు ఎలాంటి మ్యాజిక్ చేస్తారో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రోబో, రంగస్థలం, సైరా, 1 నేనొక్కడినే, సరిలేరు నీకెవ్వరు, దేవర వంటి సినిమాల్లో ఆయన చూపించిన ఫ్రేమింగ్, లైటింగ్, కలర్ టోన్స్ ఆ సినిమాలకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచాయి. ముఖ్యంగా రంగస్థలంలో ఆయన సృష్టించిన గ్రామీణ వాతావరణం ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ఒక కాలాన్ని తెరపై జీవంతో చూపించగల సామర్థ్యం రత్నవేలులో ఉందని అప్పుడే స్పష్టమైంది. అందుకే ఇప్పుడు ఆయన దర్శకత్వం వైపు అడుగులు వేయడం కేవలం మరో టెక్నీషియన్ మార్పుగా కాకుండా, ఒక విజువల్ స్టోరీటెల్లర్ కొత్త ప్రయాణంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయన సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన పెద్ది సినిమా రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ సినిమా గురించి మాట్లాడుతూ రత్నవేలు చెప్పిన విషయాలు కూడా ఆయన క్రియేటివ్ ఆలోచనలకు అద్దం పడుతున్నాయి. 40 ఏళ్ల క్రితం విజయనగరం ప్రాంత వాతావరణాన్ని గుర్తు చేసేలా ప్రత్యేక కలర్ ప్యాలెట్ రూపొందించడం, కొన్ని కీలక సన్నివేశాలను ఫిల్మ్ నెగెటివ్‌పై షూట్ చేయడం వంటి ప్రయోగాలు ఆయన సినిమాపై పెట్టే శ్రద్ధను తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో తెరకెక్కించిన క్రికెట్ మ్యాచ్ సీన్స్ ఆడియన్స్ కు కొత్త అనుభూతిని ఇస్తాయని ఆయన చెబుతున్నారు.

# నార్త్ అమెరికాలో 'పెద్ది'.. స్పీడ్ మామూలుగా లేదు...



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న భారీ చిత్రం పెద్ది విడుదలకు ముందే ఓవర్సీస్ లో ఓ రేంజ్ లో హైప్ ను సొంతం చేసుకుంటోంది. ముఖ్యంగా నార్త్ అమెరికా మార్కెట్ లో ఆ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ లో దూసుకుపోతుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఆ చిత్రం, ప్రీమియర్ షోల ద్వారానే భారీ వసూళ్ల దిశగా అడుగులు వేస్తోంది.మేకర్స్ అందించిన సమాచారం ప్రకారం, పెద్ది నార్త్ అమెరికా ప్రీమియర్ ప్రీ సేల్స్ రూపంలో ఇప్పటికే 5 లక్షల 75 వేల డాలర్లకు పైగా కలెక్షన్లు సాధించింది. ఇంకా విడుదలకు కొన్ని రోజులు ఉండగానే ఆ రేంజ్ లో బుకింగ్స్ జరగడం విశేషం. ఇప్పటి వరకు 22,500కు పైగా టికెట్లు అమ్ముడయ్యాయని మేకర్స్ తాజాగా అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. మాస్సా మాస్సా మాస్సా అంటూ పోస్ట్ చేసి.. స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు.అయితే నార్త్ అమెరికాలో తెలుగు సినిమాలకు ఎప్పటి నుంచో మంచి మార్కెట్ ఉంది. అయితే స్టార్ హీరోల సినిమాలకు మొదటి రోజు భారీ ఓపెనింగ్స్ రావడం ఇప్పుడు సాధారణంగా మారింది. కానీ పెద్ది విషయంలో కనిపిస్తున్న రెస్పాన్స్ మాత్రం వేరే స్థాయిలో ఉందని సినీ ప్రియులు చెబుతున్నారు. ముఖ్యంగా చరణ్ కు గత చిత్రాల తర్వాత వచ్చిన క్రేజ్.. పెద్ది సినిమాకు బాగా యూజ్ అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో సినిమాపై భారీ అంచనాలు పెంచింది. ఇటీవల రిలీజ్ చేసిన హల్లాల్లో సాంగ్ కు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో మాస్ ఎమోషన్స్ తో కూడిన కథతో సినిమా తెరకెక్కుతున్నట్టు తెలుస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నారు. స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ స్పెషల్ సాంగ్ తో సందడి చేయనున్నారు.ఇక చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. జగపతిబాబు, దివ్యేందు శర్మ, విజి చంద్రశేఖర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ తో తెరకెక్కుతున్న ఆ సినిమాను వృద్ధి సినిమాస్, ఐవీవై ఎంటర్టైన్మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma